తే: 11-10-2024

శ్రీయుత గౌరవనీయులైన సెక్రెటరీ TGERC తెలంగాణా రాష్ట్రం

గారికి,

TGERC HYDERABAD INWARD
14 OCT 2024
No. Sign

విషయం: నల్లవెల్లి గ్రామంలో 40సం॥ముల నుండి రైతులు గ్రామ ప్రజలు కరెంటు గురించి పడుచున్న ఇబ్బందుల గురించి....

అయ్యా!

మేము అనగా నల్లవెల్లి గ్రామస్థులము, నాగర్‌కర్నూల్ మండలము మరియూ జిల్లా తమరికి చేయు మనవి ఏమనగా మా గ్రామమునకు దాదాపు 70 సం॥రాలకు పూర్వము మంతటి సబ్‌స్టేషన్ నుండి నాగర్-కర్నూల్ పట్టణము మరియూ ఉయ్యాల వాడ, నల్లవాగుల ద్వారా కరెంటు సరఫరాను ఇవ్వడం జరిగింది. కాలక్రమంలో వాగు ద్వారా ఇవ్వబడిన లైను పాతది అవడం వల్ల వాగులో కంపచెట్లు, ఇనుప స్థంభాలు దానికి తోడు విద్యుత్తు వినియోగం పెరగడం వలన లోడ్ ఎక్కువై ఏనాడు నిర్మించిన లైన్లు సపోర్టు చేయక పోవడం వల్ల చిన్న గాలి, వానకు కూడా లైను తెగిపోవడం జంపర్లు కట్ కావడం వలన మా గ్రామమునకు విద్యుత్తు అంతరాయం కలిగి రోజుల తరబడి గ్రామంలో దైనందిన అవసరాలు మరియూ వ్యవసాయ అవసరాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. ముఖ్యంగా రైతులకు ఎనలేని నష్టము వాటిల్లుచున్నది. గతంలో మేము ఈ విషయమై లెక్కలేనన్ని సార్లు ఇక్కడ ఉన్నటువంటి ప్రాంతీయ అధికారుల దృష్టికి తీసికొని వెళ్లినప్పటికి ఫలితం లేకపోయింది. కాబట్టి పై విషయాలను పరిశీలించి మా గ్రామమునకు విద్యుత్తు లైన్లను అనుకూలతను బట్టి పునరుద్ధరించి మా గ్రామ ప్రజల మరియూ రైతుల ఇక్కట్లను తొలగించ గలరని కోరుచున్నాము.

1) [signature] (B. Chandrasekhar Reddy)
2) [signature]
3) [signature]
4) [signature]
5)
6) B Nagi Reddy
7) B. Naresh Reddy
8) B. Srinivas Reddy

ఇట్లు
నల్లవెల్లి గ్రామ ప్రజలు, రైతులు

Phones: 9440090744
9666962626
9010878788